Code : 007

# EXAMINATION STRUCTURE FOR SUMMATIVE ASSESSMENT

## SECOND TERM (OCTOBER – MARCH 2011) – MARCH 2011

## CLASS X: TELUGU

Time : 3 Hrs.

**The Question Paper will be divided into four sections :**

| | | | |
|---|---|---|---|
| Section – A | : | Reading Comprehension | 10 Marks |
| Section – B | : | Writing | 14 Marks |
| Section – C | : | Grammar | 18 Marks |
| Section – D | : | Literature & Non-detail | 38 Marks |

**Scheme of section and Weightage to content :**
**[including Non-detail text book]**

| SECTION | DETAILS OF TOPICS / SECTION | TYPES OF QUESTIONS | NO. OF QUESTIONS | MARKS |
|---|---|---|---|---|
| Section – A | Reading | M. C. Q.<br>Aparichita Gadyamsamu | 05 | 5 x 2 = 10<br>Total = 10 |
| Section – B | Writing | L. A.<br>Lekha Rachana<br>L. A.<br>Vyasa Rachana | 02 | 1 x 6 = 6<br>1 x 8 = 8<br>Total = 14 |
| Section – C | Grammar | M. C. Q.<br>1. Chandassu<br>2. Alankaras<br>3. Sandhi<br>4. Jatiyaalu<br>5. Sametalu | 05 | 1 x 4 = 4<br>1 x 4 = 4<br>1 x 4 = 4<br>2 x 2 = 4<br>2 x 1 = 2<br>Total = 18 |
| Section – D | Literature Telugu Text Book & Non-detail | 1. L. A. Pedda Prasna Gadyamsam<br>2. S. A. Chinna Prasna Gadyamsam<br>3. M. C. Q. Sandarbhalu - Gadyamsam<br>4. L. A. Padyam-Pratipadardham<br>5. L. A. Pedda Prasna Padyamsam<br>6. M. C. Q. Sandarbhalu – Padyamsam<br>7. L. A. Pedda Prasna [Upavachakam] | 07 | 1 x 4 = 4<br>1 x 2 = 2<br>2 x 3 = 6<br>1 x 8 = 8<br>1 x 4 = 4<br>2 x 3 = 6<br>1 x 8 = 8<br>Total = 38 |

**Total : 80 Marks**

Code : 007

**SECOND TERM SUMMATIVE ASSESSMENT**

**(OCT '2010 – MAR '2011) MARCH 2011**

**SAMPLE QUESTION PAPER**

**CLASS — X**

**SUBJECT —TELUGU**

**Time : 3 Hrs.** **Max. Marks — 80**

---

భాగం – ' ఎ '

1. కింది గద్యాంశాన్ని చదివి, ప్రశ్నల దిగువ నీయబడిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. 5 x 2 = 10

"ఆలోచనలను రూపొదించుకోవడానికి భాష ఒక సాధనము. భాష ప్రధానంగా ఒక సామాజిక విషయము. భాష సమాజంలోని అన్ని రంగాల్లోను, వ్యవహారాలకు ఉపయోగపడుతున్నది. ఒక సమాజంలోని విజ్ఞానాభివృద్ధి ఆ సమాజంలోని భాషలో ప్రతిబింబించాలి. విభిన్న సమాజ అవసరాలన్నిటినీ ఆ భాష ప్రయోజనాత్మకంగా సమర్థంగా నిర్వహించాలి.

ఆటవికులుగాని, అనాది జాతులు వాళ్ళుగాని మాట్లాడే భాషలు వాళ్ళ అభిప్రాయ ప్రకటనకు సరిపోవని అన్నవారు లేరు. నిజానికి "తాన్సుబరీ" చెప్పినట్లుగా "ఒక భాష దాన్ని మాట్లాడే ప్రజలకన్న గొప్పదీ కాదు, తక్కువదీ కాదు." ఇంగ్లీషు తమ మాతృభాష కాకపోయినా ఆ భాషలోనే ప్రసంగించే పెద్దలు తమ అభిప్రాయాలను ఆలోచనలను తమ మాతృభాషలో చెప్పడానికి ప్రయత్నం చేయడంలేదు. ఈ పరిస్థితి శాశ్వతంగా ఇట్లాగే కొన సాగడం సాధ్యంకాదు. ఎందుకంటే ఇంగ్లీషు నేర్చిన శిష్టుల సంఖ్య మొత్తం జనాభాలో రెండుశాతం మాత్రమే.

ప్రశ్నలు:–

**i.** భాష ఎటువంటి సాధనం?

అ. భాష డబ్బుసంపాదనకు ఒక సాధనం
ఆ. ఆలోచనలను రూపొందించుకోవడానికి
ఇ. విదేశాలకు వెళ్ళుటకు.
ఈ భాష ఎదుటివారి భావనలను అర్థం చేసుకోవడానికి.

**ii.** భాష దేన్ని ప్రతిబింబించాలి?

అ) విజ్ఞానాభివృద్ధిని ఆ) ఆర్థికాభివృద్ధిని
ఇ) జనాభా పెరుగుదలను ఈ) పై మూడూ కావు.

**iii.** భాషను గురించి తాన్సుబరీ ఏం చెప్పాడు?

అ) ఒక భాష దేశం కన్నా గొప్పదీకాదు, తక్కువదీ కాదు
ఆ) ఒక భాష మాట్లాడే ప్రజలకన్నా మిక్కిలి గొప్పది.
ఇ) ఒక భాష మాట్లాడే ప్రజలకన్నా తక్కువ.
ఈ) ఒక భాష దాన్ని మాట్లాడే ప్రజలకన్నా గొప్పది కాదు.

**iv.** ఇంగ్లీషు నేర్చిన శిష్టుల సంఖ్య–

అ) మూడు శాతం ఆ) ఐదుశాతం
ఇ) పది శాతం ఈ) రెండు శాతం.

**v.** ఆటవికుల భాష వాళ్ళ అభిప్రాయాలు చెప్పడానికి సరిపోతుందా?

అ) సరిపోతుంది ఆ) చాలదు
ఇ) ఇంకా కావాలి ఈ) మూడూకాదు.

భాగం ' బి '

**2.** కింద సూచించిన పేరు, చిరునామాలలో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 x 6 = 6**

ఢిల్లీలో నివసిస్తున్న భాస్కరరావు విశాఖపట్టణం డాబాగార్డెన్స్ లో ఉన్న తన మిత్రుడు రంగారావుకు ఢిల్లీలో జరిగిన కామన్ వెల్త్ గేమ్స్ ను గురించి వివరిస్తూ రాసే లేఖ.

**3.** కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి రెండు వందలపదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 x 8 = 8**

i. పుస్తక పఠనం – ఆవశ్యకత
ii. పర్యావరణ పరిరక్షణ
iii. విద్యార్థులు – సంఘసేవ.

**4.** ఈ పద్య పాదానికి గణ విభజన చేసి దిగువ నీయబడిన ప్రశ్నల కింది జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 x 1 = 4**

"స్వామి ద్రోహము చేసి, వేరొక ని కొల్వన్ బోతినో కాకనే"

ప్రశ్నలు:–

**i.** పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది?

అ) మత్తేభం　　ఆ) ఉత్పలమాల
ఇ) శార్దూలం　　ఈ) చంపకమాల

**ii.** ఇందులో గల గణములు

అ) మ స జ స త త గ　　ఆ) స భ ర న మ య వ
ఇ) న జ భ జ జ జ ర　　ఈ) భ ర న భ భ ర వ.

**iii.** యతి మైత్రి ఎన్నో అక్షరం

అ) 11 వ అక్షరం　ఆ) 13 వ అక్షరం　ఇ) 12 వ అక్షరం　ఈ) 14 వ అక్షరం

**iv.** పై పద్య పాదంలో ఎన్ని అక్షరాలున్నాయి?

అ) 20　ఆ) 21　ఇ) 22　ఈ) 19

**5.** కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4 x 1 = 4**

**i.** ఉన్నదాని కంటె ఎక్కువ చేసి చెప్పిన _ _ _ _

అ) ఉపమాలంకారం　　ఆ) అతిశయోక్తి అలంకారం
ఇ) క్రమాలంకారం　　ఈ) అర్థాంతరన్యాస అలంకారం.

**ii.** క్రమాలంకారానికి మరో పేరు _ _ _

అ) యథాసంఖ్యము　　ఆ) ఉపమాలంకారం
ఇ) అతిశయోక్తి అలంకారం　　ఈ) పై మూడూకాదు.

**iii.** అర్థాంతరన్యాస అలంకార లక్షణం

అ) క్రమాన్ని అనుసరించి చెప్పేది
ఆ) ఉపమాన ఉపమేయములకు చక్కని సామ్యాన్ని తెలిపేది
ఇ) ఉన్నదాని కంటే అధికంగా చేసి చెప్పేది.
ఈ) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతోను, విశేష వాక్యాన్ని సామాన్యంతో సమర్థించడం.

**iv.** ఉపమానమునకును, ఉపమేయమునకును సామ్యము చెప్పుట.

అ) ఉత్ప్రేక్షాలంకారం　　ఆ) రూపకాలంకారం
ఇ) ఉపమాలంకారం　　ఈ) అతిశయోక్తి అలంకారం.

**6.** సూత్రము కింద ఇవ్వబడిన ప్రశ్నల దిగువ జవాబులలో సరియైనది ఎన్నుకొని రాయండి. **4 x 1 = 4**

సూత్రం:- "ప్రథమ మీది పరుషములకు గసడదవలు బహుళముగా నగు"

**i.** పరుషములు అనగా

అ) గ జ డ ద బ లు　　ఆ) క, చ, ట, త, ప లు
ఇ) య ర ల వ లు　　ఈ) జ, ఞ, ణ, న మలు

**ii.** బహుళము అనగా

అ) నిత్యము　　ఆ) నిషేధము
ఇ) వికల్పము　　ఈ) పై మూడూకావు.

**iii.** ఈ సూత్రానికి ఉదాహరణ _ _ _ _

అ) వాడు గొట్టె　　ఆ) వాడు తొట్టె
ఇ) వాడు వట్టె　　ఈ) వాడు తట్టె.

**iv.** పై సూత్రం ఏ సంధి?

అ) రుగాగమ సంధి　　ఆ) త్రిక సంధి
ఇ) గ స డ ద వా దేశ సంధి　　ఈ) ద్విరుక్తటకారాదేశ సంధి.

**7.** కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి. **2 x 2 = 4**

అ) ఆణిముత్యం ఆ) కొంగజపం
ఇ) పక్కలో బల్లెం ఈ) చెవి కోసు కొను.

**8.** కింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు రాయండి. **2 x 1 = 2**

i. అత్తమీదకోపం దుత్తమీద చూపినట్లు.
ii. కుక్కతోక బట్టి గోదావరి ఈదినట్లు.
iii. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.
iv. పిల్లకాకికేం తెలుసు ఉండేలుదెబ్బ.

భాగం – ' డి '

**9.** కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 x 4 = 4**

i. రోషనారా నాటక ప్రదర్శనలో రసాభాసకు కారణం ఏమిటి?
ii. అంబేద్కర్ జీవిత నిర్మాతలు ఎవరు?

**10.** కింది వానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 x 2 = 2**

i. లక్ష్మీబాయి తండ్రి ఎటువంటివాడు.
ii. అంబేద్కర్ "సమయానికి" ఇచ్చిన ప్రాధాన్యం ఎటువంటిది?

**11.** కింది వాటిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి. **2 x 3 = 6**

i. ఏమనిషీ ప్రేమకు ద్వేషానికీ అతీతుడు కాడు.
ii. నాజీవితంలో అది ఒక సువర్ణావకాశం.
iii. ఏమిరా! నీవూ మగవాడివేనా? ఔనా? కాదా?
iv. పదేళ్ళకే మాకెన్నో విషయాలు తెలిసేవి.

**12.** కింది పద్యాల్లో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి. **1 x 8 = 8**

i. ఈ పరతంత్ర జీవనము నెట్లు భరింతురు విశ్వమెల్లను
ద్దీపితమై స్వతంత్రత కతీవ కృషిం దలఁదాల్చి మానరే
ఖా పరి పుష్టమయ్యెఁద్రిజ గంబుల గెల్చిన వారి బిడ్డలీ
యాపద నుందురా సమయమైనది లెండిఁక భారత ప్రజల్!

ii. తమయుదకంబు లన్నదులుఁద్రావవు స్వీయఫలంబు లెల్లవృ
క్షములు భుజింప వభ్రములు సస్యములందిన వట్లుగా మహో
త్తమ పురుషార్జితం బయిన ద్రవ్య మహర్నిశమున్ బరోపకా
రమునకె యౌను సుమ్మురఘురామ దయా హృదయా శుభోదయా!

**13.** కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 x 4 = 4**

i. మహాత్ముడు జాతికిచ్చిన సందేశం ఎట్టిది?
ii. జీవితంలో 'స్ట్రీట్ చిల్డ్రన్ పడుతున్న సంఘర్షణను వివరించండి?

**14.** కింది వాటిలో రెండింటికి సందర్భ వ్యాఖ్యలు రాయండి. **2 x 3 = 6**

i. కూడు తినెడి కాడ కుల భేదమేలకో
ii. నవ పర్వము లేర్పడు జాతి కత్తఱిన్.
iii. కాలమ్ములో వింత కనకాభిషేకమ్ము
iv. వాళ్ళను చూస్తుంటే పురాతత్వశాస్త్ర వేత్తలు గుర్తుకువస్తారు.

**15.** కింది వాటిలో ఒక ప్రశ్నకు వ్యాసరూప సమాధానం రాయండి. **1 x 8 = 8**

i. కొలంబో నుండి పార్వతీశం తండ్రికి ఏమని ఉత్తరం రాశాడు?
ii. పార్వతీశం దృష్టిలో లక్ష్మీప్రసన్నత వల్ల కలిగే లాభాలేవి?
iii. "బారిష్టరు పార్వతీశం" నవలలోని హాస్యాన్ని గురించి రాయండి.

****************************